LAURUS Labs
Chemistry for Better Living

September 02, 2024

| To<br><br>**The Corporate Relations Department**<br>**BSE Limited**<br>Phiroze Jeejeebhoy Towers,<br>Dalal Street,<br>Mumbai – 400 001<br><br>**Code: 540222** | To<br><br>**The Listing Department**<br>**National Stock Exchange of India Ltd.**<br>Exchange Plaza,<br>Bandra Kurla Complex, Bandra (E)<br>Mumbai – 400 051<br><br>**Code: LAURUSLABS** |
|---|---|

Dear Sir / madam,

**Sub: Newspaper Advertisement - Notice of Postal Ballot**

Further to our letter dated August 31, 2024, pursuant to Regulation 47 and 30 of the SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015, please find enclosed herewith the copies of newspaper advertisements regarding completion of dispatch of Notice of Postal Ballot dated 28th August, 2024, published in "Business Standard" (English) and "Prajasakti" (Telugu) on September 02, 2024.

A copy of the said advertisement shall also be hosted on the Company's website at www.lauruslabs.com.

This is for your information and records.

Thanking you,

Yours sincerely,

For **Laurus Labs Limited**

VENKATESWAR REDDY GOGIREDDY
Digitally signed by VENKATESWAR REDDY GOGIREDDY
Date: 2024.09.02 18:19:44 +05'30'

**G. Venkateswar Reddy**
Company Secretary &
Compliance Officer

Encl: A/a

# Heavy rain damage falls under flood cover



## CONSUMER PROTECTION

JEHANGIR B GAI

Geekay International, a business specialising in cloth and garments, had secured a Standard Fire and Special Perils Policy from National Insurance Co. This policy provided coverage for stock stored at its business premises, which were leased under a leave and licence agreement.

During the policy period of 2011-2012, heavy rains struck Mumbai on August 18, 2011. The intense downpour led to a partial collapse of the building, including the premises housing the insured's business. As a result, the stock suffered significant water damage.

> **The National Commission concluded that the policy's coverage for flood and inundation would include losses caused by heavy rains**

The insured promptly informed the insurer, which then appointed a surveyor to assess the damage and determine the value of the loss. However, the claim was later repudiated on the grounds that the policy did not cover damage resulting from heavy rains.

Aggrieved by the insurer's refusal to honour the claim, the insured filed a complaint with the Maharashtra State Consumer Disputes Redressal Commission. The complaint alleged a deficiency in service and sought a declaration requiring the insurer to settle the claim, along with 18 per cent interest and compensation of ₹25 lakh for mental harassment. The insurer contested the complaint, reiterating its decision and justifying the repudiation based on the terms and conditions of the policy.

The State Commission, however, ruled in favour of the insured, directing the insurer to pay ₹46,48,565 along with 9 per cent interest from July 18, 2011, the date the loss occurred. The Commission granted a one-month period for compliance, stipulating that any delay would result in an increased interest rate of 12 per cent. Additionally, ₹1 lakh was awarded for costs.

The insurer challenged the order by filing an appeal. It argued that the State Commission's order was incorrect as it had overlooked the terms of the policy which provided coverage for loss due to floods, but did not include perils related to heavy rains or defective construction.

The National Commission observed that the law was well settled: the terms of a policy, if ambiguous, would be construed in favour of the insured. It further observed the insurer had not been able to cite any specific exclusion clause under which the claim had been rejected.

The National Commission referred to both general dictionary definitions and legal interpretations from Black's Law Dictionary and Stroud's Judicial Dictionary where "flood" was described as an overflow or large movement of water beyond its natural confines. The Commission identified three main categories of floods: coastal floods, fluvial (river) floods, and pluvial (surface) floods. Pluvial floods, it noted, could result from flash floods caused by intense, short-term rainfall, with water flowing from surrounding hilly areas into low-lying regions, or rainwater accumulating in urban areas where concrete streets and dense construction prevent seepage.

The Commission further observed that steady rainfall over a few days or torrential rains for a short period could overwhelm drainage systems, leading to water accumulation on the streets and nearby structures, causing immense economic damage.

Based on this reasoning, the National Commission, in a judgement delivered by J. Rajendra on August 16, 2024, upheld the State Commission's decision. It concluded that the policy's coverage for "flood" and "inundation" would include losses caused by heavy rains. Consequently, the insurer's appeal was dismissed, and the order to settle the claim was upheld.

*The writer is a consumer activist*

# Go with largecap index, value fund for stable core portfolio

## In satellite, include passives that can augment returns, like momentum-based factor strategy

SANJAY KUMAR SINGH & KARTHIK JEROME

The assets under management (AUM) of passive funds have grown to ₹10.2 trillion, while active funds stand at ₹50.9 trillion as of June 2024, according to a study titled *Where the Money Flows* by Motilal Oswal Asset Management Company. Passive funds now constitute 17 per cent of the industry's total AUM.

### Key drivers of growth

Experts highlight that both demand and supply factors are behind the increasing popularity of passive funds. The Employees' Provident Fund Organisation (EPFO) is a significant contributor to the growth of passive AUM, but individual investors are also increasingly favouring these funds.

On the demand side, the consistent underperformance of active funds has led investors to explore passive options. "They have started seeking options that at least match market returns," says Vidya Bala, co-founder, PrimeInvestor.

Successive Standard & Poor's Indices Versus Active (SPIVA) reports have underscored this trend of underperformance in active funds. About 62.1 per cent large cap funds and 75.4 mid and smallcap funds underperformed their benchmarks over the 10-year period, according to the SPIVA India 2023 year-end scorecard.

Two key developments have reinforced this shift. "First, the Securities & Exchange Board of India's (Sebi) new categorisation rules limited the flexibility fund managers had previously. Second, the adoption of the Total Return Index (TRI), which includes dividends, as the benchmark further accentuated this trend," says Bala.

The rise of direct plans from 2017-2018 onward also played a crucial role in shifting investor focus. New mutual fund apps promoting direct plans highlighted a potential 1 per cent cost saving by investing directly, which led retail investors to pay more attention to the total expense ratio (TER).

"The direct plan movement made retail investors more cost-conscious. They realised that by opting for passive investments, they could reduce the expense ratio even further," says Ravi Saraogi, co-founder, Samasthiti Advisors.

On the supply side, asset management companies (AMCs) have responded to Sebi's restrictions (one fund per category) by launching multiple index funds and exchange-traded funds (ETFs) that track unique indices.

"Sebi allows AMCs to launch several index funds or ETFs as long as each tracks a different index," says Bala.

### CRITERIA TO APPLY WHEN SELECTING PASSIVE FUNDS



- **Vintage:** Prefer funds with at least three years of history so that metrics, such as tracking difference and tracking error, are available
- **Tracking difference:** Measures the gap between the fund's return and the index it replicates
- **Tracking error:** Shows the standard deviation of the variability in the difference between the daily return and index return
- **Assets under management:** Favour funds with larger AUMs to ensure economies of scale, better deals with broker, and efficient replication of the index; prefer one of the top three or four funds by size
- **Liquidity:** In case of an ETF, compare the trading price with the iNAV: If you buy at a significant premium, or sell at a significant discount, it could hurt your returns

### Core portfolio: Look for stability

The core of any portfolio should provide stability, akin to a ballast that provides stability to a ship in rough seas. "Largecap exposure is ideal, as largecap stocks are generally less volatile than midcap and smallcap stocks," says Saraogi. He adds that for largecap exposure, he prefers passive funds over active because data shows that active largecap funds often struggle to outperform their benchmarks. He suggests funds based on indices like the Nifty 50, Nifty Next 50 and Nifty 100. Those who prefer to use a single fund may go for one based on the BSE 500 or the Nifty 500.

Market cap based index funds tend to be growth oriented. "To complement them, investors may include a value-oriented fund, low volatility and/or alpha low volatility," says Bala. When used in the core portfolio, a value fund must be a long-term allocation.

### Satellite: Include return-enhancing strategies

Once a solid core is established, investors can consider taking calculated risks in the satellite portion of their portfolio in the quest for higher returns. The contents of the satellite portfolio should align with individual risk tolerance, timeframe and investment goals. Sector or thematic funds, along with certain strategy-based funds, might be appropriate choices.

"A value-oriented factor fund may be part of the satellite portfolio when it is being used by someone tactically to capture the market's tendency to favour growth and value strategies alternatively," says Saraogi.

Momentum-based strategies, being inherently volatile, are better suited for the satellite portfolio. "Momentum strategies can yield high returns but may underperform during sideways or declining markets, making them more appropriate for the satellite portion," says Saraogi.

### Sector and thematic funds: Exercise caution

While there has been a surge in the launch of sector and thematic passive offerings in recent months, experts advise caution. "Investors should mostly avoid these funds due to the concentration risk they introduce," says Saraogi.

These funds come with inherent timing risk. "Their returns can be volatile and unpredictable. There's a significant risk of entering too late and missing out on returns. Getting the entry and exit timing right consistently is difficult," says Kaustubh Belapurkar, director-manager research, Morningstar Investment Advisor. Only well-informed investors with strong conviction in specific sectors or themes should consider these funds. They should place them in the satellite portion of the portfolio.

### Role of factor-based passives

These funds can either substitute or complement active funds and market cap based indices. "If you believe that your portfolio is lacking in a certain factor, such as value, quality or momentum, get it through a factor-based fund," says Belapurkar.

Saraogi favours going with a single-factor fund rather than complex, multi-factor funds. Like sector and thematic funds, factor-based funds (especially the single-factor ones) also run timing risk.

Multi-factor funds can at times be the product of data mining. Go for them only if they have performed well in life conditions. Finally, to achieve the best outcomes, consider a mix of passive and active funds (include the latter if you have the necessary risk appetite).

**TVS HOLDINGS LIMITED**

Registered Office: "Chaitanya" No.12 Khader Nawaz Khan Road Nungambakkam Chennai - 600 006
CIN: L35999TN1962 PLC004792, www.tvsholdings.com
Email : corpsec@tvsholdings.com Ph :044 28332115

**Notice of loss of share certificates**

NOTICE is hereby given that the following share certificate(s) issued by the company are stated to have been lost or misplaced or stolen and the registered holders / the legal heirs of the registered holders thereof have applied to the company for the issue of duplicate share certificate(s)

| Folio no. | Share certificate no. | No. of shares | Distinctive nos. | Name of registered holder |
|---|---|---|---|---|
| P02919 | 1383 | 166 | 108566 to 108731 | PREMA DAS |

The public are hereby warned against purchasing or dealing in any way, with the above share certificates. Any person(s) who has/have any claim(s) in respect of the said share certificates should lodge such claim(s) with the company at its registered office at the address given above within 15 days of publication of this notice, after which no claim will be entertained and the company will proceed to issue duplicate share certificates.

Place: Chennai
Date : 02.09.2024

For TVS Holdings Limited
R Raja Prakash
Company Secretary

ੴ ਸ੍ਰੀ ਵਾਹਿਗੁਰੂ ਜੀ ਕੀ ਫ਼ਤਹਿ
**Punjab & Sind Bank**
(A Govt. of India Undertaking)
Digital Banking Department
E-mail: ho.dbd@psb.co.in
*Where service is a way of life*

**Tender Notice**

Sealed tenders are invited for "**Request for Empanelment of FinTech Companies.**" For specifications & other relevant details, Please visit Bank's website (**https://punjabandsindbank.co.in**). Any further changes related to the said Tender shall be posted on Bank's website only.

Date: 31.08.2024
Dy. General Manager (DBD)

**GUJARAT URJA VIKAS NIGAM LIMITED**

GUVNL

Sardar Patel Vidyut Bhavan,
Race Course, Vadodara 390007
PBX : (0265) 2310582-86, Web : www.guvnl.com

**NOTICE INVITING TENDER**

Tender Search Code on ISN-ETS: GUVNL-2024- TN000010

GUVNL invites tenders for setting up of 400 MW/800MWh Standalone Battery Energy Storage Systems with additional Green shoe option of 400 MW/800 MWh in Gujarat under Tariff-Based Global Competitive Bidding (Phase-IV) followed by e-reverse auction. For tender documents please visit the website **www.bharat-electronictender.com** and **www.guvnl.com**. The last date of bid submission is **14.10.2024**

Chief Finance Manager (Power Trading)

**APOLLO SINDOORI HOTELS LIMITED**

CIN- L72300TN1998PLC041360
Regd. Office: No. 43/5, Hussain Mansion, Greams Road, Thousand Lights, Chennai - 600006. Ph: 044 - 49045002
Website: www.apollosindoori.com, E-Mail: info@apollosindoori.com

**NOTICE TO SHAREHOLDERS**

Notice is hereby given that the 26th Annual General Meeting (AGM) of the members of the Company will be held on Thursday, 26th September, 2024 at 11:00 am through Video Conferencing (VC) and Other Audio Visual Means (OAVM) as per provisions of the Companies Act, 2013, rules framed thereunder and SEBI (Listing Obligations and Disclosure Requirements) Regulations, 2015 read with Ministry of Corporate Affairs (MCA) circulars dated April 8, 2020, April 13, 2020, May 05, 2020 , January 13, 2021, May 5, 2022, December 28, 2022 and September 25, 2023 (collectively referred to as "MCA Circulars") without the physical presence of members at a common venue.

The Company is pleased to provide remote e-voting facility to the members to cast their votes electronically on all the resolutions set forth in the notice convening the 26th AGM. The facility of e-voting will also be made available at the AGM and members attending the AGM through VC/OAVM, who have not cast their vote by remote e-voting, will be able to vote at the AGM. The Company has availed the services of CDSL to provide the facility of remote e-voting / e-voting at the AGM.

The remote e-voting begins on Monday, 23rd September 2024 at 9 A.M. and ends on Wednesday, 25th September 2024 at 5.00 P.M. During this period, shareholders of the Company, holding shares either in physical form or in dematerialized form as on the cut-off date Thursday, 19th September, 2024 may cast their vote electronically. The e-voting module shall be disabled by CDSL for voting thereafter. The voting rights of the members shall be in proportion to their shares in the paid up share capital of the Company as on the cut-off date i.e. 19th September 2024.

Any person who acquires shares of the Company and becomes a member of the Company after sending of the notice and holding shares as on the cut-off date, may obtain login ID and password by sending a request at helpdesk.evoting@cdslindia.com. However, if he/she is already registered with CDSL for remote e-voting then he/she can use his/her existing User ID and password for casting the vote.

The detailed instructions for joining the AGM through VC/OAVM and casting the vote through remote e-voting /e-voting at the AGM is provided in the notice of AGM. A member may participate in the AGM even after exercising his right to vote through remote e-voting but shall not be allowed to vote again at the meeting.

Members who need assistance before or during the AGM regarding e-voting facility and/or VC/OAVM facility, can send a request to helpdesk.evoting@cdslindia.com or contact at toll free No. 1800 21 09911.

The Register of Members and Share Transfer Books of the Company will remain closed from 20th September 2024 (Friday) to 26th September 2024 (Thursday) (both days inclusive) for the purpose of AGM and dividend. The dividend when sanctioned will be payable to those equity shareholders holding shares either in physical form or in dematerialized form as on the record date i.e. 19th September 2024.

The copy of the notice is available on the website of the Company at www.apollosindoori.com and on the website of CDSL at www.evotingindia.com.

Place : Chennai
Date : 02.09.2024

By order of the Board
For Apollo Sindoori Hotels Ltd.
D V Swathi
Company Secretary

**LAURUS Labs**
Chemistry for Better Living

**Laurus Labs Limited**

**Regd. Office:** Laurus Enclave, Plot Office 01, E. Bonangi Village, Parawada (M), Anakapalli District, Andhra Pradesh-531021, India
**Corp. Office:** 2nd Floor, Serene Chambers, Road No. 7, Banjara Hills, Hyderabad - 500034, Telangana, India
**Tel:** +91 40 3980 4333; **E-mail:** secretarial@lauruslabs.com; **Website:** www.lauruslabs.com
**Corporate Identity Number: L24239AP2005PLC047518**

**NOTICE**

Members are hereby informed that pursuant to Section 110 of the Companies Act, 2013, (the "Act"), read together with the Companies (Management and Administration) Rules, 2014, the Secretarial Standard-2 on General Meetings issued by the Institute of Company Secretaries of India ("SS-2"), General Circular No. 20/2020 dated 05.05.2020, General Circular No. 02/2022 dated 05.05.2022, General Circular No. 10/2022 dated 28.12.2022 and General Circular No. 09/2023 dated 25.09.2023 issued by the Ministry of Corporate Affairs (the "MCA Circulars"), the Company has sought approval of members of the company for Appointment of Mr. Ramesh Subrahmanian (DIN: 02933019) as a Non-executive Independent Director of the Company as mentioned in the Notice of Postal Ballot dated 28th August, 2024, by way of postal ballot through remote electronic voting (e-voting).

In compliance with the aforesaid MCA Circulars, the Company has dispatched the postal ballot notice on Saturday, 31st August, 2024 to all the members whose names appear on the register of members / list of beneficial owners as on 23rd August, 2024 only through electronic mode to those members whose email address is registered with the Company / Depository Participant. Members whose e-mail IDs are not registered with the depositories are requested to send required details and documents as described in the notice of postal ballot to our Registrar & Share Transfer Agent ('RTA') i.e., KFin Technologies Limited.

Pursuant to aforesaid circulars, the hard copy of postal ballot notice, forms and pre-paid business envelope will not be sent for this postal ballot. The voting can be done only through remote e-voting facility. The Company has engaged the services of National Securities Depository Limited ("NSDL") for facilitating the remote e-voting process. The remote e-voting period commences on Wednesday, 04th September, 2024 at 9:00 a.m. and will conclude on Thursday, 03rd October, 2024 at 05:00 p.m. The remote e-voting shall not be allowed beyond the said date and time and the e-voting module shall be disabled by NSDL for voting thereafter. Members are requested to read the instructions in the 'Notes' of this postal ballot notice for casting their vote electronically.

A person whose name is recorded in the register of members or in the register of beneficial owners maintained by depositories as on 30th August, 2024 ("cut-off date") only shall be entitled to avail the facility of remote e-voting and a person who is not a member as on the cut-off date should treat this Notice for information purposes only. The voting right of members shall be in proportion to their shares of the paid-up equity share capital of the company as on the cut-off date.

E-voting facility is available at the web-link; www.evoting.nsdl.com. Notice of Postal Ballot along with Explanatory Statement interalia indicating the process and manner of casting vote through remote e-voting is available at the website of the Company at www.lauruslabs.com, the website of stock exchanges at www.bseindia.com and www.nseindia.com and website of NSDL at www.evoting.nsdl.com.

M/s. RPR & Associates (Membership No. FCS 5783) (CP No. 5360), Practicing Company Secretaries have been appointed as the Scrutinizer to scrutinize the postal ballot in a fair and transparent manner.

The results of postal ballot along with the report of scrutinizer will be declared within 2 working days from the date of conclusion of the Postal Ballot process on the stock exchanges where the Company's shares are listed. The results shall also be placed on the website of the Company i.e., www.lauruslabs.com and on the website of NSDL i.e., www.evoting.nsdl.com immediately after the declaration of results.

Helpdesk details for Shareholders for any technical issues related to login through Depository i.e. NSDL and CDSL:

| Login type | Helpdesk details |
|---|---|
| Shareholders holding securities with NSDL | Email: evoting@nsdl.co.in or call at toll free no.: 1800 1020 990 or 1800 22 44 30 |
| Shareholders holding securities with CDSL | Email: helpdesk.evoting@cdslindia.com or contact at 022- 23058738 or 022-23058542-43 |

By Order of the Board
For **Laurus Labs Limited**
Sd/-
**G. Venkateswar Reddy**
Company Secretary

Place: Hyderabad
Date: 31.08.2024



సదస్సులో మాట్లాడుతున్న విజ్జూకృష్ణన్

# ఉధృతంగా రైతాంగ పోరాటాలు

- ప్రజలను చీల్చుతున్న మతోన్మాదంపై సమరం
- 2014 నుంచి 2024 వరకు రైతాంగ సంక్షోభం
- మూడు నల్ల చట్టాలకు వ్యతిరేకంగా పోరాట ఫలితమే బిజెపి ఓటమి
- నవంబర్ 15 నుంచి ఆందోళనలు, 26న చలో ఢిల్లీ
- ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

దేశ వ్యాప్తంగా రైతాంగ పోరాటాలు ఉధృతంగా సాగుతున్నాయని ఎఐకెఎస్ జాతీయ ప్రధాన కార్యదర్శి విజ్జూ కృష్ణన్ తెలిపారు. సరళీకరణ, ప్రజలను చీల్చుతున్న మతో న్మాదంపై సమరం చేయాల్సిన అవసరం ఉందని పిలుపునిచ్చారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అధికారం చేపట్టిన 2014 నుంచి 2024 వరకు 4.32 లక్షల మంది రైతులు, వలస కార్మికులు ఆత్మహత్యలు చేసుకున్నారని గుర్తు చేశారు. వీరిలో 1.12 లక్షల మంది రైతులు ఉంటే, 3.20 లక్షల మంది వలస కార్మికులు ఉన్నారని అన్నారు. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజక వర్గం పరిధిలోని రాందాస్‌పల్లి గేటు సమీపంలోని శుభం కన్వెన్షన్ హాల్‌లో రెండు రోజులుగా రైతు సంఘం రాష్ట్ర శిక్షణా తరగతులు కొనసాగుతున్నాయి. ఆదివారం 'వ్యవసాయ రంగం–సవాళ్లు– ప్రత్యామ్నయం' అంశంపై విజ్జూ కృష్ణన్ వివరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

బెంగాల్, గుజరాత్ రాష్ట్రాల్లో ఆత్మహత్య చేసుకున్న రైతుల వివరాలు రికార్డుల్లో నమోదు కావడం లేదన్నారు. మహిళలు, కౌలు రైతులను ప్రభుత్వం విస్మరించిందని తెలిపారు. ఎరువులు, విత్తనాలపై సబ్సిడీల్లో కోత విధించారన్నారు. ఉపాధి హామీ ద్వారా 200 పని దినాలు కల్పిస్తామని చెప్పి మోసం చేసిందన్నారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా ఏడాదిలో రూ.1000 కోట్ల నష్టం జరుగుతోందన్నారు. పత్తి సాగు చేస్తే క్వింటాలకు రూ.11 వేల నుంచి రూ.15 వేల వరకు ఖర్చు అవుతుంటే.. కేవలం రూ.6,600 మద్దతు ధర ప్రకటించడం ఎంతవరకు సబబని ప్రశ్నించారు. పంజాబ్, హర్యానా, ఆంధ్రప్రదేశ్, కేరళ రాష్ట్రాల్లో పత్తి ఉత్పత్తి అధికంగా ఉందని చెప్పారు. నల్ల చట్టాలకు వ్యతిరేకిస్తూ 385 రోజుల పాటు నిర్వహించిన ఆందోళనల్లో 738 మంది రైతులు మృతి చెందారని గుర్తు చేశారు. ఫలితంగా కేంద్ర ప్రభుత్వం చట్టాలను వెనక్కి తీసుకోక తప్పలేదన్నారు. తదనంతరం జరిగిన పార్లమెంటు ఎన్నికల్లో పంజాబ్, హర్యానా రాష్ట్రాల్లో బిజెపి తన స్థానాలను కోల్పోయిందన్నారు. ఉద్యమం బలంగా జరిగిన 38 స్థానాల్లో బిజెపి ఓటమి చవి చూసిందని తెలిపారు. కానీ ఎన్నికల అనంతరం మోడీ ప్రభుత్వం తన విధానాలను వెనక్కి తీసుకోవడం లేదని విమర్శించారు. చంద్రబాబు నాయుడు, నితీష్‌కుమార్ మద్దతుతో మోడీ ప్రభుత్వం కొనసాగుతుందన్నారు. కేవలం రైతాంగ పోరాటాలే కాకుండా స్థానిక సమస్యలపైనా ఉద్యమాలు చేయాలన్నారు.

షుగర్ కో ఆపరేటివ్ సొసైటీలను ఎన్సీపీ, బీజేపీ, శివసేన ప్రభుత్వాలు తమ ఆధీనంలోకి తీసుకున్నాయన్నారు. కానీ కేవలం కేరళలోనే 16 వేల సహకార సంఘాలు పనిచేస్తున్నాయని తెలిపారు. ఏడాదికి రూ.1.16 లక్షల కోట్ల ఉత్పత్తిని సాధిస్తున్నాయని చెప్పారు. రూ.45 వేలకు కోట్ల డిపాజిట్లు కలిగి ఉందన్నారు. పంటల బీమాను జిల్లా యూనిట్‌గా కాకుండా గ్రామ యూనిటీగా పంట నష్టపరిహారం అందించే విధంగా మార్పులు చేయాల్సిన అవసరం ఉందన్నారు. రాజస్థాన్‌లో పంట నష్టపోయిన రైతులకు ఇన్సూరెన్స్ వర్తింపజేయాలని నిర్వహించిన పోరాటాల ఫలితంగా రూ.3 వేల కోట్ల పరిహారం రైతాంగం సాధించారని చెప్పారు. ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా 14 రకాల సరుకులను అందజేయాలని డిమాండ్ చేశారు. 2006 అటవీ హక్కుల చట్టం ప్రకారం పోడు రైతులకు హక్కు పత్రాలివ్వాలన్నారు. ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను పూర్తిస్థాయిలో ఖర్చు చేయాలన్నారు. సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు.

**నవంబర్ 15 నుంచి ఆందోళనలు**

నవంబర్ 15 నుంచి 25 వరకు ఆందోళన కార్యక్రమాలు నిర్వహించాలని పిలుపునిచ్చారు. పది రోజుల పాటు ఎంపీలకు వినతిపత్రం అందజేయాలని ఉమ్మడి రైతు సంఘాల జేఏసీ నిర్ణయించిందన్నారు. నవంబర్ 26న చలో ఢిల్లీలో భాగంగా నిరసన కార్యక్రమాలు చేపట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.సాగర్, సీనియర్ నాయకులు పి.జంగారెడ్డి, జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రామచందర్, మధుసూదన్‌రెడ్డి, మండల అధ్యక్ష, కార్యదర్శులు ముసలయ్య, రామకృష్ణారెడ్డి, రాష్ట్ర నాయకులు కడిగల్ల భాస్కర్ తదితరులు ఉన్నారు.

# జలదిగ్బంధంలో రాష్ట్రం

- పొంగిపొర్లుతున్న వాగులు, వంకలు
- తెగిన రోడ్లు, రాకపోకలకు అంతరాయం
- మున్నేరు వాగు ఉధృతితో నీటమునిగిన 'ఖమ్మం'
- సహాయక చర్యల్లో అగ్నిమాపక, ఎన్‌డిఆర్‌ఎఫ్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

ఎడతెరిపి లేకుండా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలతో రాష్ట్రం జలదిగ్బంధమయింది. దాంతో వర్షం పడుతుందంటేనే ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. సాధారణం కంటే ఎక్కువ శాతం వర్షాలు కురవడంతో రాష్ట్రవ్యాప్తంగా పలు జిల్లాల్లో ప్రజలు కోలుకోలేని పరిస్థితి ఏర్పడింది. భారీ వర్షాలతో పలు చోట్ల పంటలు దెబ్బతినగా... రైతులు తీవ్రంగా నష్టపోతున్నారు. రహదారులన్నీ చెరువులను తలపిస్తుండగా, లోతట్టు ప్రాంతాలన్నీ మునిగిపోయాయి. వాగులు, వంకలు పొంగిపోర్లుతున్నాయి. రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. రాష్ట్రంతోపాటు ఎగువన కురుస్తున్న వర్షాలతో ప్రాజెక్టుల్లోకి వరదనీరు చేరుతోంది. దాంతో గేట్లు ఎత్తి దిగువకు వదులుతున్నారు. ఖమ్మం జిల్లాలోని మున్నేరు వాగులోకి భారీగా వరదనీరు చేరుతుండటంతో ఉధృతంగా ప్రవహిస్తోంది. దాంతో ఖమ్మం నగరం జలదిగ్బంధంలో ఉంది. పలు కాలనీలను వరద చుట్టుముట్టడంతో ప్రజలు సహాయక చర్యల కోసం ఎదురుచూస్తున్నారు. రైల్వే ట్రాక్టులు నీట మునిగిపోవడంతో పలు రైళ్లు రద్దయ్యాయి. సింగరేణిలో బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

**ఉమ్మడి వరంగల్ జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు**

వరంగల్ జిల్లాలో వరంగల్–ఏటూర్‌నాగారం మధ్య రాకపోకలు నిలిచిపోయాయి. వరంగల్–హైదరాబాద్ హైవేపై రఘునాథపల్లి వద్ద వరద నీరు చేరడంతో కొన్ని గంటలపాటు రాకపోకలు నిలిచిపోయి, భారీగా ట్రాఫిక్ జామయింది. జనగామ డిసిపి రాజు మహేంద్రనాయక్ నేతృత్వంలో పోలీసులు జాతీయ రహదారిపై డివైడర్లను జెసిబితో తొలగించి వరద వెళ్లేలా చర్యలు తీసుకున్నారు. మహబూబాబాద్ జిల్లా ఇంటికన్నె–కేసముద్రం మధ్య రైల్వే ట్రాక్ కొట్టుకుపోవడంతో రైళ్ల రాకపోకలు నిలిచిపోయాయి. మొక్కజొన్న, వరి పొలాలు నీటమునిగాయి. చెరువులు తెగిపోయాయి. చలివాగు, మున్నేరు, ఆకేరు, పాకాల, జంపన్నవాగు, జీడి వాగు, దయ్యాల వాగులు ఉధృతంగా ప్రవహిస్తున్నాయి. ఆత్మకూరు మండలంలోని కటాక్షపూర్ మత్తడి పోటెత్తడంతో వరంగల్–ములుగు జాతీయ రహదారిపైకి భారీ వరద చేరింది. మంత్రి సీతక్క వరద పరిస్థితిని స్వయంగా పరిశీలించారు. కటాక్షపూర్ చెరువు మత్తడి ఉధృతి, రాకపోకలకు అంతరాయం కలగకుండా తీసుకోవాల్సిన చర్యలపై అధికారులను ఆదేశించారు.

వరంగల్, హన్మకొండ నగరాల్లో భారీ వర్షాలు కురవడంతో నాలాలు పొంగిపొర్లాయి. హన్మకొండ బస్టాండ్ ప్రాంతం



భారీ వర్షాలకు తెగిన రహదారి

జలమయమై వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. హన్మకొండ–కాజీపేట ప్రధాన రహదారి 'నిట్' సమీపంలో త్రివేణి సూపర్‌మార్కెట్ వద్ద భారీ వరద చేరింది. హన్మకొండ తిరుమల జంక్షన్‌ను వరద ముంచెత్తింది. వరంగల్ నగరంలో 32, 33, 39 డివిజన్‌లలో లక్ష్మీనగర్, ఏకశిలానగర్, హనుమాన్‌నగర్ ప్రాంతాల్లో వరద ఇండ్లల్లోకి చేరింది. నిత్యావసర వస్తువులు తడిసిపోవడంతో కాలనీవాసులు సహాయం కోసం ఎదురుచూస్తున్నారు. బీరన్నకుంట, ఎన్ఎన్ నగర్, గిరిప్రసాద్‌నగర్ ప్రాంతాల్లో వరదముంపులో ప్రజలు చిక్కుకున్నారు. వీరిని సురక్షిత ప్రాంతాలకు గ్రేటర్ వరంగల్ మున్సిపల్ అధికారులు తరలిస్తున్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన జర్రిపోతుల మల్లికార్జున్ (35) పశువుల కోసం వెళ్లి స్థానిక వాగులో ప్రమాదవశాత్తు పడి మృతి చెందారు. మహబూబాబాద్ జిల్లా తొర్రూర్ మండలం వెంకటాపురం గ్రామానికి చెందిన గుండాల నరసయ్య చేపల వేటకు వెళ్లి గ్రామంలోని బర్లచెరువులో గల్లంతయ్యారు. జనగామ జిల్లా దేవరుప్పుల మండలంలోని కడవెండి వాగు ఉధృతంగా ప్రవహిస్తుండటంతో 150 గొర్రెలు ఆ వరదలో చిక్కుకొని కొట్టుకుపోయాయి. కాగా గొర్రెల కాపరులను గ్రామస్తులు జాగ్రత్తగా ఒడ్డున చేర్చారు.

రంగారెడ్డి జిల్లాలోని మియాపూర్, మాదాపూర్, గచ్చిబౌలి, చందానగర్, రాయదుర్గం, కొండాపూర్ తదితర ప్రాంతాల్లో భారీ వర్షం కురిసింది. రాజేంద్రనగర్ సర్కిల్‌లో పలు ఇండ్లలోకి వర్షపు నీరు చేరింది. ఆమనగల్, కడ్తాల్ మండలాల్లో పంటలు నేలకొరిగాయి. ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. మేడిగడ్డ శంకర్ కొండ తాండా గ్రామ పంచాయతీల మధ్య ఉన్న కత్వ వాగు ప్రమాదకరంగా పొంగి పొర్లుతుంది. శంకర్‌పల్లి మండలంలోని మూసీ, పొద్దుటూరు, టంగుటూరు వాగులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. శంషాబాద్ మండలంలోని మల్కారం గ్రామ రెవెన్యూ పరిధిలో ఈసీ వాగు ఉధృతంగా ప్రవహిస్తున్నది. కెబి దొడ్డి, సుల్తాన్‌పల్లి గ్రామాల్లో వందల ఎకరాల వ్యవసాయ భూములు నీట మునిగాయి. వికారాబాద్ జిల్లాలోని వికారాబాద్, తాండూర్, మోమిన్‌పేట మండలాల్లో పలు ఇండ్లు కూలిపోయాయి. బషీరాబాద్ మండలంలో వరి పంట నీటమునిగింది. యాలాల పరిధిలోని కాగ్నా నది జుంటిపల్లి, శివసాగర్ ప్రాజెక్టులు పొంగిపొర్లాయి. నవాబుపేట మండలంలో పలు గ్రామాలకు రాకపోకలు నిలిచిపోయాయి.

ఉమ్మడి మెదక్ జిల్లాలో చెరువులు కుంటలు నిండుకుండల్లా మారాయి. బెజ్జంకి క్రాసింగ్ నుంచి మండల కేంద్రానికి వచ్చే ప్రధాన రోడ్డుపై ఈదులవాగు నీటి ప్రవాహంతో పొంగిపొర్లుతుండటంతో గ్రామ పంచాయతీ ట్రాక్టర్ ద్వారా ప్రయాణికులను వాగు దాటిస్తున్నారు. హుస్నాబాద్ ఆర్టీసీ డిపో ప్రహరీ గోడ కూలింది. హుస్నాబాద్ ఎల్లమ్మ చెరువు మత్తడి పడటంతో పందిళ్ల వాగుపై వరద నీరు ప్రవహించడంతో రాకపోకలు నిలిచిపోయాయి. కిష్టాపూర్ ఆల్ దీ డ్యామ్ నిండి పొంగిపొర్లుతుండటంతో గ్రామానికి ఉన్న రహదారిని తూప్రాన్ మున్సిపల్ అధికారులు మూసివేశారు. నిజాంపేట మండల కేంద్రం నుంచి చల్మెడ వెళ్లే రోడ్డులో కల్వర్టు పై నుండి నీరు వెళ్ళడంతో పోలీసు శాఖ ముళ్ళ కంపలను అడ్డంగా వేయించి ప్రజలను అప్రమత్తం చేశారు. సంగారెడ్డి జిల్లా జహీరాబాద్‌లో చేతికి వచ్చిన మినుము, పెసర పంటలు నీట మునిగిపోయాయి. నారింజ డ్యామ్ సామర్థ్యం ఒక టీఎంసీ కాగా నిండుకుండలా మారడంతో ఒక గేటు ఎత్తి 19 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు.

**ఒసిల్లో స్తంభించిన బొగ్గు ఉత్పత్తి**

జయశంకర్–భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని కెటికె ఒసి–2,3లో గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా బొగ్గు ఉత్పత్తి స్తంభించింది. ఒసి–2లో రోజుకు 4వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా, రెండు రోజుల్లో ఎనిమిది వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది. ఒసి–3లో రోజుకు 5వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం కాగా రెండు రోజులకు గాను 10వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి స్తంభించింది. రెండు ఓసీల్లో కలిసి రెండు రోజుల్లో మొత్తం 18వేల టన్నుల బొగ్గు ఉత్పత్తి నిలిచిపోయింది.

## వరదల పర్యవేక్షణకు కంట్రోల్ రూమ్

- ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి వెల్లడి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో సచివాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్‌ను ఏర్పాటు చేసినట్టు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి తెలిపారు. ఆదివారం హైదరాబాద్‌లోని డాక్టర్ బిఆర్ అంబేద్కర్ సచివాలయంలో కలెక్టర్లతో సిఎస్ టెలికాన్ఫరెన్స్‌లో నిర్వహించారు. ఈ సందర్భంగా సచివాలయంలో ప్రత్యేకంగా కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి వరదలు, వర్షాల పరిస్థితిని సమీక్షించారు. దీనికనుగుణంగా సచివాలయంలోని గ్రౌండ్ ఫ్లోర్ రూమ్ నెంబర్ 34లో విపత్తుల నిర్వహణ శాఖ ఆధ్వర్యంలో కంట్రోల్ రూమ్ ప్రారంభించారు. 040–2345 4088 నెంబర్ ద్వారా ప్రభుత్వం దృష్టికి తీసుకరావాలని సూచించారు. వర్షాలు, వరదల పరిస్థితిపై కలెక్టర్లతో ఎప్పటికప్పుడు సంప్రదించి వారికి కావాల్సిన సహాయ సహకారాలు, తగు సూచనలను కంట్రోల్ రూమ్ ద్వారా అందిస్తారని తెలిపారు.

## డ్రగ్స్ ముఠా అరెస్ట్

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

డ్రగ్స్ విక్రయిస్తున్న ఒడిశా రాష్ట్రానికి చెందిన ఇద్దరు యువకులను మహేశ్వరం ఎస్ఒటి టీమ్, ఆదిభట్ల పోలీసులు అరెస్టు చేశారు. కేసుకు సంబంధించిన వివరాలను ఆదిభట్ల సిఐ రాఘవేందర్‌రెడ్డి ఆదివారం మీడియాకు వెల్లడించారు. ఒడిశాకు చెందిన బిస్వాజిత్ మధు, సంతోష్ సర్కార్ కొంగర కలాన్ గ్రామం లక్ష్మి దేవమ్మ గార్డెన్ సమీపంలోని లేబర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. అధిక డబ్బు సంపాధించాలనే ఉద్దేశంతో వీరు ఒడిశా నుంచి ఐదు కిలోల గంజాయిని హైదరాబాద్‌కు తీసుకొచ్చి స్థానిక యువతకు విక్రయిస్తున్నారు. వారు ఉండే చుట్టుపక్కల లేబర్ కాలనీలో కూడా డ్రగ్స్ అమ్ముతున్నారు. పక్కా సమాచారం అందుకున్న పోలీసులు శనివారం రాత్రి వీరిని అరెస్టు చేశారు. వీరి నుంచి డ్రగ్స్‌తోపాటు రూ.లక్ష నగదును స్వాధీనం చేసుకున్నారు. గతంలో కూడా వీరిపై పలు కేసులు ఉన్నాయి. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్టు సీఐ తెలిపారు.



వివరాలు వెల్లడిస్తున్న సిఐ రాఘవేందర్‌రెడ్డి

# 24 గంటలు అప్రమత్తంగా ఉండాలి

- సిఎం రేవంత్ రెడ్డి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల నేపథ్యంలో వివిధ శాఖల ఉన్నతాధికారులు 24 గంటలూ అప్రమత్తంగా ఉండాలని సిఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. ఆదివారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అత్యవసర సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వర్‌రావు, దామోదర రాజనర్సింహ, జూపల్లి కృష్ణారావు తదితరులతో ఫోన్‌లో రివ్యూ చేసి అప్రమత్తం చేశారు. సిఎస్, డిజిపి, మున్సిపల్, కరెంట్, పంచాయతీ రాజ్, హైడ్రా, ఇరిగేషన్ అధికారులు నిరంతరాయంగా అప్రమత్తంగా ఉండాలని టెలికాన్ఫరెన్స్‌లో ఆదేశించారు. జిల్లాల్లో కలెక్టర్లు, ఎస్‌పిలు, రెవెన్యూ, ఇరిగేషన్, మున్సిపల్ అధికారులు 24 గంటలూ క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచించారు. అధికారులు సెలవులు పెట్టొద్దన్నారు. సెలవులు పెట్టిన వారు వెంటనే రద్దు చేసుకొని వెంటనే పనుల్లో నిమగ్నం కావాలని ముఖ్యమంత్రి ఆదేశించారు. అత్యవసర విభాగాల అధికారులు క్షేత్ర స్థాయిలో ఉంటూ ఎప్పటికప్పుడు సమాచారాన్ని సిఎంఒ కార్యాలయానికి పంపాలని కోరారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో తక్షణ సహాయ చర్యలు చేపట్టాలని సూచించారు. అత్యవసర పనులుంటే తప్పా ప్రజలు బయటకి రావొద్దని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. లోతట్టు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉంటూ ఏ అవసరం ఉన్నా అధికారులకు ఫోన్‌లో సమాచారం ఇవ్వాలని సూచించారు. మంత్రులు, ఎంపిలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు స్థానికంగా ఉంటూ సహాయక కార్యక్రమాలు చేపట్టాలని సిఎం ఆదేశించారు. సహాయ కార్యక్రమాల్లో భాగం కావాలని కాంగ్రెస్ కార్యకర్తలను కోరారు.

భారీ వర్షాల నేపథ్యంలో సిఎం రేవంత్ రెడ్డి ఇరిగేషన్ శాఖ అధికారులకు కీలక ఆదేశాలు జారీ చేశారు. వరద నీటిని వృథా చేయకుండా భవిష్యత్తు అవసరాల కోసం ప్రాజెక్టుల పరిధిలోని రిజర్వాయర్లు, చెరువులు, కుంటల్లో నిల్వ చేయాలని సూచించారు. ఎల్లంపల్లికి వచ్చిన వరద నీటిని వీలైనంత మేరకు లిఫ్ట్ చేయాలని, రోజుకు ఒక టిఎంసి తగ్గకుండా డ్రా చేయాలని అధికారులను ఆదేశించారు. నంది, గాయత్రి పంప్ హౌస్‌ల ద్వారా లిఫ్ట్ చేసి రిజర్వాయర్లు నింపాలని సూచించారు. మిడ్ మానేరు, లోయర్ మానేరు డ్యామ్‌తో పాటు రంగనాయక్ సాగర్, మల్లన్నసాగర్ వరకు జలాశయాల్లోకి ఏకధాటిగా నీటిని లిఫ్ట్ చేయాలని ఆదేశించారు. రంగనాయక సాగర్ నుంచి నీటిని పంపింగ్ చేసి మల్లన్న సాగర్, కొండపోచమ్మ సాగర్ నింపాలనీ, అక్కడి నుంచి సింగూర్ ప్రాజెక్ట్, నిజాంసాగర్ ప్రాజెక్ట్ వరకు నీటిని తరలించాలని ఆదేశించారు. కేంద్ర జల సంఘం మార్గదర్శకాల ప్రకారం మల్లన్నసాగర్, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్లలో సాధ్యమైనంత వరకు నీటిని నిల్వ చేయాలనీ, కొండపోచమ్మ సాగర్ నుంచి హల్దీ వాగు ద్వారా నిజాంసాగర్ ప్రాజెక్టుకు నీటిని తరలించాలని ముఖ్యమంత్రి సూచించారు. మల్లన్నసాగర్‌లో గరిష్ఠంగా 18 నుంచి 20 టిఎంసిలు, కొండపోచమ్మ సాగర్‌లో 10 టిఎంసిలు నిల్వ చేయాలని ఆదేశించారు. ఈ సందర్భంగా అన్ని ముందు జాగ్రత్తలు పాటించాలని ఆయన అధికారులను అప్రమత్తం చేశారు.

## రేవంత్ రెడ్డికి అమిత్‌షా ఫోన్

**ప్రజాశక్తి -హైదరాబాద్ బ్యూరో**

కేంద్ర హోం మంత్రి అమిత్‌షా సిఎం రేవంత్‌రెడ్డికి ఆదివారం ఫోన్ చేశారు. రాష్ట్రంలో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలు, వరదల పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో వరదల వల్ల వాటిల్లిన నష్టాన్ని ఈ సందర్భంగా సిఎం రేవంత్ వివరించారు. ప్రాణ నష్టం జరగకుండా తగిన జాగ్రత్తలు తీసుకుంటున్నామని తెలిపారు. ఈ మేరకు అవసరమైన తక్షణ సహాయాన్ని అందిస్తామనీ, కేంద్ర ప్రభుత్వం తరుపున వరద సహాయక చర్యలు అందిస్తామని హోం మంత్రి హామీ ఇచ్చారు. రాష్ట్ర స్థాయి అధికారులు, జిల్లాల కలెక్టర్లతో నేరుగా సిఎం మాట్లాడి ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. అవాంఛనీయ పరిస్థితులు తలెత్తకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అప్రమత్తం చేస్తున్నారు. బాధిత కుటుంబాలను ఆదుకుంటామని సిఎం భరోసానిచ్చారు.

## నేడు విద్యా సంస్థలకు సెలవు

గత మూడు రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న భారీ వర్షాల కారణంగా ప్రభుత్వ, ప్రయివేటు విద్యా సంస్థలకు సోమవారం సెలవు ఇస్తున్నట్టు రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది.

## ఆందోళన వద్దు, ఆదుకుంటాం

- మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి

**ప్రజాశక్తి - హైదరాబాద్ బ్యూరో**

గత రెండు రోజులుగా రాష్ట్రంలో కురుస్తున్న భారీ వర్షాల నేపథ్యంలో ప్రజలు ఆందోళన చెందొద్దనీ, ప్రభుత్వం అన్ని విధాల ఆదుకుంటుందని రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఆదివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో భారీ వర్షాలు, వరద పరిస్థితులపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారితో కలిసి జిల్లా కలెక్టర్లు, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అధికారులతో సమీక్షించారు. సోమవారం కూడా భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణ శాఖ హెచ్చరికల నేపథ్యంలో అధికారులు మరింత అప్రమత్తంగా ఉండి ప్రాణ, ఆస్తి నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఖమ్మం, కొత్తగూడెం, వరంగల్, సూర్యాపేట, నల్లగొండ, హైదరాబాద్ తదితర జిల్లాల్లో నెలకొన్న పరిస్థితులపై అధికారులనడిగి తెలుసుకున్నారు. ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాల వల్ల ఎలాంటి పరిస్థితులు ఎదురైనా ఎదుర్కొనేందుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్లను అప్రమత్తం చేశారు. వరద ముప్పు ప్రాంతాల్లో సహాయక చర్యలను ముమ్మరం చేయాలని ఆదేశించారు. లోతట్టు ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించి, అవసరమైన ప్రాంతాల్లో పునరావాస కేంద్రాలను వెంటనే ఏర్పాటు చేయాలని చెప్పారు. రెస్క్యూటీమ్‌లు, ఎన్‌డిఆర్‌ఎఫ్ బృందాలు అవసరమైతే రక్షణ చర్యలకు హెలికాప్టర్లు వినియోగించాలని ఆదేశించారు.

LAURUS Labs
Chemistry for Better Living

**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్**

**రిజిస్టర్డ్ ఆఫీస్:** లారస్ ఎన్‌క్లేవ్, ప్లాట్ ఆఫీస్ 01, ఇ. బోనంగి గ్రామం, పరవాడ మండలం, అనకాపల్లి జిల్లా - 531 021, ఆంధ్రప్రదేశ్.
**కార్పొరేట్ ఆఫీస్:** 2వ అంతస్తు, సెరీన్ ఛాంబర్స్, రోడ్ నెం. 7, బంజారాహిల్స్, హైదరాబాద్ - 500 034, తెలంగాణ.
**ఫోన్:** +91 40 3980 4333; **ఈ-మెయిల్:** secretarial@lauruslabs.com; **వెబ్‌సైట్:** www.lauruslabs.com
**కార్పొరేట్ గుర్తింపు సంఖ్య : L24239AP2005PLC047518**

**ప్రకటన**

ఇందుమూలంగా సభ్యులకు తెలియజేయునది ఏమనగా కార్పొరేట్ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ద్వారా జారీచేసిన జనరల్ సర్క్యులర్ నెం.20/2020 తేది: 05.05.2020, జనరల్ సర్క్యులర్ నెం.02/2022 తేది: 05.05.2022, జనరల్ సర్క్యులర్ నెం.10/2022 తేదీ.28.12.2022 మరియు జనరల్ సర్క్యులర్ నెం.09/2023 తేది: 25.09.2023 ("ఎంసిఏ సర్క్యులర్లు"), ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కంపెనీ సెక్రటరీస్ ఆఫ్ ఇండియా ద్వారా జారీచేసిన జనరల్ మీటింగ్‌లపై సెక్రటేరియల్ స్టాండర్డ్–2 ("ఎస్ఎస్–2"), కంపెనీస్ (మేనేజ్‌మెంట్ అండ్ అడ్మినిస్ట్రేషన్) రూల్స్, 2014 తో చదవబడు కంపెనీల చట్టం, 2013 (ది 'చట్టం')లోని సెక్షన్ 10ను అనుసరించి, రిమోట్ ఎలక్ట్రానిక్ ఓటింగ్ (ఈ–ఓటింగ్) ద్వారా తేది: 28 ఆగస్టు, 2024 నాటి పోస్టల్ బ్యాలెట్ నోటీసులో పేర్కొన్నట్లుగా కంపెనీ యొక్క నాన్–ఎగ్జిక్యూటివ్ ఇండిపెండెంట్ డైరెక్టర్‌గా శ్రీ. రమేష్ సుబ్రమణియన్ (డిఐఎన్: 02933019) నియామకం కోసం కంపెనీ సభ్యుల ఆమోదాన్ని కోరడమైనది.

పైన పేర్కొన్న ఎంసిఏ సర్క్యులర్‌లకు అనుగుణంగా, కంపెనీ / డిపాజిటరీ పార్టిసిపెంట్‌తో ఇమెయిల్ అడ్రస్‌లను నమోదు చేయబడిన అట్టి సభ్యులకు ఎలక్ట్రానిక్ విధానం ద్వారా మాత్రమే 23 ఆగస్టు, 2024 నాటికి సభ్యుల రిజిస్టర్ / బెనిఫిషయల్ ఓనర్స్ జాబితాలో పేర్లు ఉన్న సభ్యులందరికీ 31 ఆగస్టు, 2024న పోస్టల్ బ్యాలెట్ నోటీసును కంపెనీ పంపింది. డిపాజిటరీలలో ఇ-మెయిల్ ఐడిలు నమోదు చేసుకోని సభ్యులు పోస్టల్ బ్యాలెట్ నోటీసులో వివరించిన విధంగా అవసరమైన వివరాలు మరియు పత్రాలను మా రిజిస్ట్రార్ & షేర్ ట్రాన్స్‌ఫర్ ఏజెంట్ ('ఆర్‌టిఏ') అనగా కెఫిన్ టెక్నాలజీస్ లిమిటెడ్‌కి పంపవలసిందిగా అభ్యర్థించబడింది.

పైన పేర్కొన్న సర్క్యులర్‌ల కారణంగా, పోస్టల్ బ్యాలెట్ నోటీసు యొక్క కాగితపు కాపీ, ఫారాలు మరియు ప్రీ–పెయిడ్ బిజినెస్ ఎన్వలప్ ఈ పోస్టల్ బ్యాలెట్ కోసం పంపబడవు. రిమోట్ ఇ–ఓటింగ్ సౌకర్యం ద్వారా మాత్రమే ఓటింగ్ చేయవచ్చు. రిమోట్ ఇ–ఓటింగ్ ప్రక్రియను సులభతరం చేయడానికి నేషనల్ సెక్యూరిటీస్ డిపాజిటరీ లిమిటెడ్ ("ఎన్ఎస్‌డిఎల్") సేవలను కంపెనీ ఉపయోగిస్తున్నది.. రిమోట్ ఇ–ఓటింగ్ వ్యవధి బుధవారం, 04 సెప్టెంబర్, 2024న ఉ. 9:00 గంటలకు ప్రారంభమవుతుంది మరియు గురువారం, 03 అక్టోబర్, 2024 సా.05:00 గంటలకు ముగుస్తుంది. పేర్కొన్న తేదీ మరియు సమయం తర్వాత రిమోట్ ఇ–ఓటింగ్ అనుమతించబడదు మరియు ఆ తర్వాత ఓటింగ్ కోసం ఇ–ఓటింగ్ మాడ్యూల్ ఎన్ఎస్‌డిఎల్ ద్వారా నిలిపివేయబడుతుంది. సభ్యులు తమ ఓటును ఎలక్ట్రానిక్ పద్ధతిలో వేయడానికి ఈ పోస్టల్ బ్యాలెట్ నోటీసులోని 'నోట్స్'లోని సూచనలను చదవవలసిందిగా అభ్యరించడమైనది.

30 ఆగస్టు, 2024 ("కటాఫ్ తేది") డిపాజిటరీల ద్వారా నిర్వహించబడుతున్న సభ్యుల రిజిస్టర్‌లో లేదా బెనిఫిషియల్ రిజిస్టర్‌లో పేరు నమోదు చేయబడిన వ్యక్తి మాత్రమే రిమోట్ ఇ–ఓటింగ్ సదుపాయాన్ని పొందేందుకు అర్హులు. కటాఫ్ తేది నాటికి సభ్యుడు కాని వ్యక్తికి సమాచార నిమిత్తం కోసం మాత్రమే ఈ నోటీసును పరిగణించాలి. సభ్యుల ఓటింగ్ హక్కులు కటాఫ్ తేదీ నాటికి కంపెనీ యొక్క చెల్లించిన ఈక్విటీ షేర్ క్యాపిటల్‌లో వారి షేర్లకు నిష్పతిలో ఉంటుంది.

ఇ–ఓటింగ్ సౌకర్యం వెబ్–లింక్: www.evoting.nsdl.comలో అందుబాటులో ఉంది. రిమోట్ ఇ–ఓటింగ్ ద్వారా ఓటువేసే ప్రక్రియ మరియు పద్ధతిని సూచించే వివరణాత్మక స్టేట్‌మెంట్‌తో పాటు పోస్టల్ బ్యాలెట్ నోటీసు కంపెనీ వెబ్‌సైట్: www.lauruslabs.comలో, స్టాక్ ఎక్స్ఛేంజీల వెబ్‌సైట్: www.bseindia.com మరియు www.nseindia.com నందు మరియు ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్: www.evoting.nsdl.com లో అందుబాటులో ఉంది.

న్యాయమైన మరియు పారదర్శకంగా పోస్టల్ బ్యాలెట్‌ను పరిశీలించడానికి స్క్రూటినైజర్‌గా మెసర్స్ ఆర్‌పిఆర్ & అసోసియేట్స్ (మెంబర్‌షిష్ నెం.ఎఫ్‌సిఎస్ 5783) (సిపి నెం.5360), ప్రాక్టీసింగ్ కంపెనీ సెక్రటరీలు నియమించబడ్డారు.

కంపెనీ షేర్లు జాబితా చేయబడిన స్టాక్ ఎక్స్ఛేంజీలలో పోస్టల్ బ్యాలెట్ ప్రక్రియ ముగిసిన తేదీ నుండి 2 పని రోజులలో స్క్రూటినైజర్ నివేదికతో పాటు పోస్టల్ బ్యాలెట్ ఫలితాలు ప్రకటించబడతాయి. ఫలితాలను ప్రకటించిన వెంటనే కంపెనీ వెబ్‌సైట్ అనగా www.lauruslabs.com మరియు ఎన్ఎస్‌డిఎల్ వెబ్‌సైట్ అనగా www.evoting.nsdl.com లో కూడా ఫలితాలు ఉంచబడతాయి.

డిపాజిటరీ అనగా ఎన్ఎస్‌డిఎల్ మరియు సిడిఎస్‌ఎల్ ద్వారా లాగిన్‌కు సంబంధించిన ఏదేని సాంకేతిక సమస్యల పరిష్కారం కోసం వాటాదారుల కోసం హెల్ప్‌డెస్క్ వివరాలు:

| లాగిన్ రకం | హెల్ప్‌డెస్క్ వివరాలు |
|---|---|
| NSDLతో సెక్యూరిటీలను కలిగియున్న వాటాదారులు | ఇమెయిల్: evoting@nsdl.co.in లేదా<br>కాల్ చేయండి టోల్ ఫ్రీ నెం: 1800 1020 990 లేదా 1800 22 44 30 |
| CDSLతో సెక్యూరిటీలను కలిగియున్న వాటాదారులు | ఇమెయిల్: helpdesk.evoting@cdslindia.com లేదా<br>సంప్రదించండి: 022-23058738 లేదా 022-23058542-43 |

బోర్డు ఆదేశం మేరకు
**లారస్ ల్యాబ్స్ లిమిటెడ్** తరపున
సం/-
**జి. వెంకటేశ్వర్ రెడ్డి**
కంపెనీ సెక్రటరీ

**ప్రదేశం: హైదరాబాద్**
**తేది: 31.08.2024**